Regd. No.
H. NL. 18
సంపుటి: 56
సంచిక: 41

# జమీన్ రైతు

11-10-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

# ఎం.పి.లు జారిపోతారని 'అన్న' బెంగా?

దేశ రాజకీయాలలో ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న అకాలీదళ్ పార్టీని, అస్సాం విద్యార్థి సంస్థ 'ఆసు'ను కేంద్రం పైకి రెచ్చగొట్టి భారతదేశం పార్టీ స్థాపనకు మార్గాన్ని సుగమం చేసుకోవాలని తెలుగుదేశం నాయకులు ప్రయత్నిస్తున్నారు. కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న అకాలీదళ్ ఘనవిజయం సాధించగా, 'ఆసు' కూడా ప్రాంతీయ పార్టీగా అవతరించి ఎన్నికలలో ఘన విజయం సాధించేందుకు సమాయత్తమవు

## 'భారతదేశం' స్థాపన ఆరాటానికి ఇదా అసలు కారణం?

తున్నది. పంజాబ్ అస్సాంలలో రాజకీయ చతురతతో ఒప్పందం కుదుర్చుకుని దేశసమగ్రతకు ప్రమాదకరంగా పరిణమించిన అక్కడి ఉద్యమాలను చల్లార్చడంతో ప్రధాని రాజీవ్ గాంధీ ప్రతిష్ఠ ఒక్కసారిగా ఆకాశమంత ఎత్తుకు పెరిగింది. ఆయన తర్వాత దేశ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నది కేంద్రంతో జయప్రదంగా ఒప్పందం కుదుర్చుకున్న అకాలీదళ్‌పార్టీ, అసు సంస్థ లేనని రాజకీయ వర్గాలవారు పేర్కొంటున్నారు.

మా హైదరాబాదు విలేఖరి

పెరుగుతున్న శ్రీ రాజీవ్‌గాంధీ ప్రతిష్ఠకు భయపడి భారతదేశంపార్టీ ఏర్పాటును తాత్కాలికంగా వాయిదా వేసుకున్న తెలుగుదేశం నాయకులకు ప్రాంతీయ శక్తులతోకూడిన 'అకాలీదళ్', 'ఆసు' విజయం తర్వాత తిరిగి ఆశలు తలెత్తాయి. అందువల్లనే తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర, పంజాబ్‌లో 'అకాలీదళ్' విజయం తర్వాత మెరుపులాగా దేశమంతా పర్యటిస్తూ భారతదేశం పార్టీ ఏర్పాటు గురించి తిరిగి ప్రచారం ప్రారంభించారని తెలుగుదేశం వర్గాలవారు తెలిపారు. అకాలీదళ్ విజయం సాధించిన మరుక్షణమే ఉపేంద్ర కామా రాత్రి అభినందన సందేశాలు వెళ్ళాయి. మరే కాంగ్రెసేతర ప్రతిపక్ష నాయకులు కూడా ఊహించనంత వేగంతో

ఉపేంద్ర ప్రమాణస్వీకార ఉత్సవానికి పంజాబ్ వెళ్లి ఆయా అక్కడ ముఖ్యమంత్రి బర్నాలాతో కలిసి చర్చలు జరిపారు. అకాలీదళ్, తెలుగుదేశంపార్టీ సిద్ధాంతాలు ఒకటేనని రెండూ రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కోరుతున్నాయని విలేఖరుల గోష్ఠిలో ఉపేంద్ర ప్రకటించారు. ఆయన ప్రకటనను రాజకీయ వర్గాలవారు విడ్డూరంగా పేర్కొంటున్నారు. దేశరాజకీయాలలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించేందుకు అకాలీదళ్‌ను పంజాబ్ ఎన్నికలలో గెలిపించేందుకు కాంగ్రెస్ (ఐ) తాను బుద్ధిపూర్వకంగా ఓటమిని కొనితెచ్చుకొన్నదనే విషయం ఉపేంద్రకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. సున్నితమైన పంజాబ్ సమస్యను కొత్త ఒరవడితో పరిష్కరించే ప్రయత్నాలు అమలు జరుగుతున్నప్పుడు కేంద్ర రాష్ట్రసంబంధాలు అనే పాతపక్క వివాదంతో అకాలీదళ్‌ను రెచ్చగొట్టడానికి ప్రయత్నించడం సబబు కాదని రాజకీయపరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

తెలుగుదేశం ఎన్నిప్రయత్నాలు చేసినా అకాలీదళ్, ఆసు ఆ పార్టీతో సహకరించి కేంద్రంతో ఘర్షణపెట్టుకునే అవకాశాలు తక్కువని జాతీయ ప్రతిపక్షనాయకుడొకరు వ్యాఖ్యానించారు. కేంద్రం సహకారం లేకపోతే అకాలీలు పెరుగుతున్న [illegible] అదేవిధంగా అస్సాం విద్యార్థిసంస్థ పరిస్థితికూడా అంతేనని ఆయన పేర్కొన్నారు.

1984లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి ఘనవిజయం సాధించిన తర్వాత, భారతదేశం పార్టీఏర్పాటు ఆలోచన శ్రీ రామారావు బుర్రను తొలిచివేసింది. అయితే ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రతిష్ఠ అప్పట్లో బాగా ఉన్నందువల్ల ఇప్పుడు భారతదేశం పార్టీ ఏర్పాటుచేసి లాభమేమి. పెడితే తిరిగి పార్లమెంటు ఎన్నికలు వచ్చేసమయంలో పెట్టుకోవచ్చునని ముఖ్యమంత్రికి ఆయన హితులు సన్నిహితులు చెప్పారు. ఆ లోపున ప్రధానితో సయోధ్యగా మెలిగి రాష్ట్రానికి అవసరాలను సాధించుకోవాలని సూచించినందువల్ల పార్టీ వాయిదాపడింది. అయితే అకాలీదళ్ 'ఆసు' విజయాలు చూసి తర్వాత పార్టీని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి తిరిగి తాపత్రయాన్ని వ్యక్తంచేస్తున్నారని తెలుస్తున్నది. పంజాబ్ అస్సాం ఒప్పందాల తర్వాత శ్రీ రాజీవ్‌గాంధీ ప్రతిష్ఠ మరింత బాగా పెరిగిపోయినందున ఇప్పుడు పార్టీ ప్రారంభించడం ఆత్మహత్యా సదృశ్యమని శ్రీ రామారావుకు ఆయన సలహాదారులు హెచ్చరిస్తున్నారు. కాని పార్టీ వెంటనే ప్రారంభించాలని ఆయన ఆరాటపడడానికి ఆసక్తికరమైన మరొక ముఖ్యకారణంకూడా ఉందని అంటున్నారు. దేశరాజకీయాలలో తనకు పునాదిని వేసుకోవడం ప్రారంభించాలనే ఆలోచనతోపాటు, శ్రీ రాజీవ్‌గాంధీ పనితీరు, వ్యక్తిత్వం పట్ల రోజురోజుకు ఆకర్షితులవుతున్న తెలుగుదేశం పార్లమెంటరీ సభ్యులను తిరిగి తనవైపుకు తిప్పుకోడానికి పార్టీని వెంటనే స్థాపించడం అవసరమని ఆయన అనుకుంటున్నట్లు చెబుతున్నారు. తెలుగుదేశం




'దేశం' సంచార రాయబారి ఉపేంద్ర

ఎం.పి లకు మరెవ్వరికి లభించనంత ముఖ్యంగా కోటిపదేశదర్శనంగా ఢిల్లీలో ప్రధాని ఇంటర్వ్యూలు లభిస్తున్నాయని

—కాకవ 7 వ పేజీలో

PHONE : 6167




1. Booking of the above scooter which opened on 1st October, 1985, closes on 21st October, 1985.
2. Application forms will be available with the above dealer against cash payment of Rs.5/– each.
3. All applications received between 1-10-1985 and 21-10-1985 (both days inclusive) will be treated as having been received on the same date.
4. Priority numbers will be decided on a computer using Pseudo Random Number Generation Technique, or manually, depending on the number of applications.
5. Priority numbers will be on a dealerwise basis.
6. For the terms and conditions please read the application form carefully.

bajaj auto ltd
Value for money, for years

## అందమైన భవనము అమ్మబడును

నెల్లూరు టౌను ప్రభుత్వాసుపత్రికి ఎదురు కాలనీలో, 2160 చ. అ. స్థలములో సుమారు 1000 చ. అ. ఆధునాతన కట్టుబడి, రెండు బెడ్‌రూములు అటాచ్డ్ బాత్‌రూం, డైనింగుహాలు, డ్రాయింగుహాలు, కిచన్‌రూం, పిట్ అవుట్‌లెట్, పోర్టికో, అందమైన లాన్, పూలకుండీలు, అందమైన కట్‌బోర్డు కర్టెన్లు, బావి, మోటారు, ఓవర్‌హెడ్ ట్యాంకు, అందమైన కాంపౌండు గోడ గల ఈ ఇంటికి పడమర, తూర్పున రోడ్డు గలదు. భవన రూపురేఖలు దిద్దుబడిలో మద్రాసు, నెల్లూరు సంస్థకు ఆర్కిటెక్ట్ సంస్థ మోహన్ అసోసియేట్సువారిచే నిర్మించబడినది.

Tel.: 6130 / 3885

M/s. Mohan Associates
6. Saraswathi Nagar, Dargamitta,
NELLORE – 524 003.

# 'ప్రతాపరుద్రీయం' వెండితెర కెక్కలేదేమి?

అటు ఉత్తరాదివాళ్ళలో, ఇటు రాయలసీమవాళ్ళలో చేరనందువల్ల నెల్లూరికి రావలసినంత ఫలితం, గుర్తింపు రాలేదేమోననిపిస్తుంది. ఇది ముఖ్యంగా నాటకకళలో, రాజకీయరంగంలో ఒక విధంగా వాఙ్మయంలో గూడ ప్రతిఫలించింది. టూకీగా చెప్పాలంటే, వేదం వెంకటరాయశాస్త్రి, తిక్కవరపు రామిరెడ్డి, దొరస్వామి అయ్యంగారు, నెల్లూరు నాగరాజారావు, తూములూరు శివరామయ్య, మరుపూరు కోదండరామరెడ్డి, ఒంగోలు వెంకటసుబ్బయ్య, బెజవాడ గోపాలరెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య, ఆనం చెంచు సుబ్బారెడ్డి మొదలైనవారు వాళ్ళవాళ్ళ రంగాలలో ఎవ్వరికీ తక్కువైనవాళ్ళు కారు. కాని తెలుగుదేశంలో వాళ్ళ ప్రతిభకు తగిన ఆదరణ, గుర్తింపు రాలేదని నా అభిప్రాయము. నేను తప్పుగా భావించవచ్చు. అలా తప్పుగావుంటే అందరికంటేముందు నేను సంతోషిస్తాను. తర్వాత, తర్వాత తిక్కవరపు వెంకటరమణారెడ్డి హాస్యనటనలోను, [illegible] విలన్‌గాను, వై. వి. రావు, ఘంటసాల బలరామయ్యగారలు సినీ డైరెక్టర్లుగాను, ఎస్. వి. [illegible] బ్రహ్మణ్యం నేపథ్యగాయకుడుగాను, శ్రీ వంగాల చంద్రారెడ్డి ప్రధాన న్యాయమూర్తిగాను, ఆమంచర్ల గంగాధరరావు ప్రత్యేకులు వ్యాఖ్యాతలుగాను, మందరపు కమ్యూనిస్టు నాయకులుగాను కీర్తివంతులైనారు. కాదనడానికి వీలులేదు.

> **నా నెల్లూరు జ్ఞాపకాలు**
>
> ❖ ❖ ❖
>
> ప్రొఫెసర్ కందాడి శేషాద్రి

నాటకాలకు సినిమాలకు వద్దాం. వేదం వెంకటరాయశాస్త్రి మహాపండితుడు. ఉభయభాషా ప్రవీణుడు, అభిజ్ఞాన శాకుంతలం నుండి బొబ్బిలి యుద్ధం వరకు ఆయన విశాల నాటకసామ్రాజ్యం నెలకొల్పారు. కాలాంతరంలో వేటాడబడే ఒంటి పద్యం—

శ్రీ [illegible] గ్రీవా చెదరక
చేతు [illegible]
[illegible]
[illegible]
స్వామి [illegible] ప్రమవిస్మృత
ముఖ్య [illegible]
[illegible]
[illegible]

షేక్స్‌పియర్‌గూడ వేటాడబడే తీరను వర్ణిందాను.

ముగ్గురుగు శకుంతల వర్ణనము—

"[illegible] వతగ్రాగము
[illegible] పల్లవంబు
క్రొంబెనే [illegible] ధావిమిద్ధము
(జ్ఞాపకానికి రాలేదు—KS)

ఈ పద్యమునుండి ప్రతాపరుద్రీయంలో ఎలావుండో చూడండి - ఎంతదూరమో దానికి దీనికి,

—కావలి శివ పేటలో



LINTAS L 85 208 TL
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

## పినాకిని తీరం

పాత్రికేయులు—

ఒక చిరకాల కోర్కె!

నెల్లూరు పత్రికలవారితో పత్రికద్వారానే ముందు ముచ్చటించాలని చాలకాలంగా అనుకొంటున్నాను. వాయిదా వేసుకొంటూ వస్తున్నాను. మంచి విషయాన్ని ఎందుకు వాయిదా వేయాలి అని నాకు నేను ప్రశ్నించుకొని ప్రస్తావిస్తున్నాను.

పాత్రికేయులూ మానవమాత్రులే. మానవ సహజమైన రాగద్వేషాలు, అభిమాన దురభిమానాలు, పరుషులు పత్తింపులు, ఆలోచనలలో దృక్పథంలో వచ్చే అభిప్రాయభేదాలు, రాజకీయ వ్యక్తిగత అనుబంధాలు పోటాపోటీలు ఇటువంటి వాటన్నిటికీ వారూ సహజంగా అతీతులు కాలేరు; కావాలని ఆకాంక్షించవచ్చు కాని. కాగలరని ఆశించడం మాత్రం అత్యాశే అవుతుంది.

కాని కొన్నివిషయాల్లో, కొన్ని ప్రజా సమస్యల విషయంలో వారు పై బలహీనతలను అధిగమించి వ్యవహరించవచ్చు; సమైక్యంగా, సంఘటితంగా పని చేసేవీలుంటుంది: అన్ని వ్యవహారాలకిపి అకారణ చిల్లరపదేబట్లు అరచేలవకాశం మాత్రంలేకుండాపోలేదు, ఏకాకిగా అరచేదానికంటే, మూకగా పోరాడగలిగితే, మంచిని ఎంతైనా సాధించవచ్చునని నోరులేని ప్రజలకు ఎంతైనా సేవచేయవచ్చునని నా దృఢవిశ్వాసం.

సోమశిల వంటి సాధారణ సమస్యలు అనేకం వున్నాయి. దానికి కేటాయింపులు చాలినంతగా జరగడంలేదు. ఇంకా 87 కోట్లు కావాలట; ఏడవ ప్రణాళికాంతానికిగాని పూర్తికాదట! మొన్న ఆత్మకూరు ఎం.ఎల్.ఎ. డాక్టర్ సుందరరామరెడ్డి ప్రశ్నకు శాసన సభలో మంత్రిగారు చెప్పిన సమాధానం ఇది. మంత్రిగారు చెప్పిన ప్రకారం ప్రాజెక్టు ఖర్చు అనుకున్నదానికంటే దాదాపు నాలుగైదురెట్లు పెరుగుతున్నది: కేటాయింపులు ఈవిధంగా చేస్తుంటే పూర్తి కావడానికి మరో రెండు ప్రణాళికలైనా అవసరమవుతాయి. దీని సత్వర పరిపూర్తికి పత్రికలు ఎంతైనా ఆందోళన చేయవచ్చు. సోమశిలంటే ఇదొక్కటని కాదు. అభివృద్ధికార్యాలన్నీ అవిధంగానే కుంటుతున్నాయి,

అవినీతి పెచ్చుపెరిగిపోయింది! జిల్లాయంగా తక్కువేమీ కాదంటే, కాంగ్రెస్ పాలనలోనే పెచ్చురెల్లుమేస్తున్నది. అధికార్లు అవినీతిలో బరితెగించడమే కాదు, మంత్రులనుకూడా గడ్డిపరకగా చూసే దౌర్భాగ్యస్థితి దాపురించింది.

నేరాలు అధికమైపోయాయి; హత్యలకూ అంతులేకుండా పోతున్నాయి. పోలీస్‌నుండి ప్రదర్శితంకావలసిన శ్రద్ధ పత్తాలు కరువవుతున్నాయి; అవినీతికాడు అధికార పదవులందులు; ఒత్తిడుల వారి మీదవుండవచ్చు. దీనికల్లా కలిసి భద్రత లేదనే భయం ప్రజల్లో రోజురోజుకు ఎక్కువవుతున్నది.

ఈ విధంగా వ్రాసుకుంటూపోతే కొండవీడు చేంతాడంత అవుతుంది. ఇటువంటి అన్యాయాలు, అక్రమాలు ఎదుర్కొనడంలో పత్రికలు ముక్తకంఠంతో వ్యవహరించే అవకాశంలేదా? పత్రికలు తమవని ఇవ్వాలు చేయడంలేదని కాదు; ఇంకా బలంగా, దృఢంగా చేయడానికి వీలులేదా అని? అందరూ అన్ని వార్తలూ 'కార్బన్ కాపీలు'గా ప్రకటించాలనేది నా వుద్దేశ్యం కాదు; వార్తాసేకరణలో, చిత్రణలో వ్యక్తిత్వం ప్రదర్శించవచ్చు; వివరాలివ్వడంలో, కొత్త కొత్త విషయాలను కొత్త కొత్త కోణాలనుండి పాఠకునికి చూపడంలో పోటీపడవచ్చు: తమ తమ ప్రత్యేకతలను, వ్యక్తిత్వాలను చాటుకోవచ్చు.

కాని మనం ఇచ్చే వార్తలు వాస్తవాన్ని వక్రీకరించేట్లుగా వుండకూడదు; వుద్దేశ్యపూర్వకంగా పాఠకుడ్ని పెడదారి పట్టించేట్లుగా వుండకూడదు; న్యాయం జరగవలసిందిపోయి అన్యాయం జరిపేట్లుగా వుండకూడదు; సమాజానికి, విచ్ఛిన్నకర శక్తులకు అండగా పత్రికలుండేట్లుగా వుండాలి; పత్రికలంటే ప్రజలకి సింహస్వప్నంలా వుండాలి!

మనసులోని మాటను ప్రకటించుకోవడంతప్ప, నీతులు బోధించడం నా వుద్దేశ్యంకానేకాదు; ఆ పెద్దరికం నాకు లేదు. పత్రికల విన్నప్పుడల్లా చాలా అన్యాయం జరిగిపోతున్నది. అందువల్లనే ఇంతగా వ్రాయవలసివస్తున్నది. ఈ సత్సంకల్పానికి కలిసివచ్చే పాత్రికేయసోదరులెవరైనా వుంటారా? ఈ వ్రాత అరణ్యరోదనే అవుతుందా?

—నర

### బాడుగకు

పొగతోట కూడలిలో రాఘవ సినీ కాంప్లెక్స్ వెనకవైపు (ప్రస్తుతం, పరితా క్లినిక్ యున్నట్టి) భవనంలో క్రింది భాగంలో కొంత, మేడపై భాగము బాడుగకు ఇవ్వబడును. మిగతా వివరాలకు ఈ క్రింది చిరునామాలో సంప్రదించండి. ఫోన్స్: 3798 5443.

డా. పూండ్ల శ్రీనివాసుల రెడ్డి,
"పరితా క్లినిక్" — పొగతోట — నెల్లూరు-1

### విజయదశమి, దీపావళి పండుగలకు

మీ "షాపు" "ఇల్లు" "సంస్థ" అలంకరణ, ఆహ్లాదమునకు వేలపై పరిచే "లినోలియం మరియు ఫర్నిషింగ్ క్లాత్స్" సరికొత్త రంగులు డిజైనులు వచ్చియున్నవి.

గుప్తా ఏజన్సీస్ ట్రంకరోడ్డు — నెల్లూరు
Phone No 3421 Res 4553 — 4060 pp.

జరూరు కాపీలు, వ్యాకులు వచ్చుకాలంటు కవ్వు, ఎవ్వరికన్నాను చెబితివ్వా

# ప్రమాదాలు జరగకముందే ఆక్రమణలు తొలగించండి

నెల్లూరులో ఆక్రమణల తొలగింపు అనేది ఒక ప్రహసనమైపోయింది. ఎప్పుడో ఎవరో 'యూనాదివాడు ఏకోసేవి వట్లు' హఠాత్తుగా దుండుకుగా విచక్షణారహితంగా నేలమట్టమవుతున్న ఆక్రమణలనే కాదు, కే.కి ఎవరికి అర్థంకాని వీథుల్లో ఆగాగనవుతున్న కొట్టులనుకూడా తొలగించడం, వాటి తీవ్రత్వం సృష్టించడం, వద్దంతర్గతంచడం చివరకు ఆక్రమణదారుల హాహాకారాలు, పరిశానాయకుల బోర్యాలతో చప్పబడిపోవడం. నాలుగు రోజుల్లో తొలగించబడిన ఆక్రమణలన్నీ యథాస్థానాలను అలంకరించడం. ఈ భాగోతం మామూలైపోయింది.

ఆక్రమణల తొలగింపు అంటే జాయింట్ కలెక్టరుగా శ్రీ హెచ్. కె. బాబు చేసినదే శాశ్వతంగానిలిచిపోయింది. ఆత్మకూరు బస్‌స్టాండువద్ద ఉత్తరంగా ట్రంకురోడ్డు కిరువైపులా, కమీజాన తేమ్మాగార్డెన్‌లో పశ్వేవల్లికాల్వ గట్టున ఉండిన వర్కుషాపులు వగైరాలన్నిటినీ బుల్‌డోజర్‌తో నేలమట్టంచేసి రాకపోకలని రోడ్డును విశాలంచేశారు. అక్కడక్కడ మాత్రమే తొలగించబడిన ఆక్రమణలు పునరాక్రమణకు జరగలేదు.

## నెల్లూరు సంగతులు

అప్పుడుకూడా టవున్లో ట్రాఫిక్ రద్దీగల కొన్ని ప్రాంతాల్లో అటువంటి కఠినమైనతొలగింపు కార్యక్రమం అవసరం. అనాటివరకె ఎమర్జెన్సీ లేదనుకోండి; హెచ్. కె. బాబువలెనే వ్యవహ్క- పిడుగువంటి జాయింటు కలెక్టరు వున్నారు— శ్రీ దయాచారి. ఆయన ట్రాఫిక్‌కు ప్రతిబంధకంగా, ప్రమాదకరంగావున్న ఆక్రమణలు తొలగించగలిగితే టవునుకు శాశ్వతంగా మేలు చేసినవారవుతారు.

టవునులో వాహనాల రాకపోకలు అత్యధికంగా కలిగి ఆక్రమణలకు గురియైనరోడ్లు కొంతవున్నాయి. కానిఅందులో మరీముఖ్యంగా పేర్కొనదగినవి: అటు మైపాడురోడ్డు; అంటే వవలాక్‌తోట, ఇటు ముత్తుకూరురోడ్డు. ప్రప్రథమంగా ఈ రెండుచోట్ల రోడ్డు దురాక్రమణల తొలగింపు ప్రారంభం కావాలి.

ఈ రెండింటికూడా ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీలో ముత్తుకూరురోడ్డు మొదటగా వస్తుంది. కృష్ణపట్నం రేవుకు ఓడరావడం ఎప్పుడు ప్రారంభమైందో, లారీల రాకపోకలు పెచ్చుపెరిగిపోయాయి. ఆ పెరుగుదల ఒక్కసారిగా రెండుమూడురెట్లు వుంటుంది. కాని పి. డబ్ల్యు. డి. ఆఫీసువద్దనున్న బ్రిడ్జిసెంటరులో అంగళ్ళు, బాలినాలి జనం గుంపులు, నాలుగురోడ్ల కూడలి ఇరుకు రాకపోకలు....అదే ఒకపెద్ద "బాటిల్ నెక్". అది దాటితే హరనాథపురం పోదవునా రెండుమూడు ఫర్లాంగులవర్యంతం రోడ్డుకిరువైపులా రోడ్డుకొక్కి పొడుచుకొని వచ్చివున్న గుడిసెలు, సైకిలుబండ్ల మొకలు కిళ్ళీవరకు రోడ్డే స్థానం. రోడ్లోనే మంచాలమీద విశ్రాంతి; రోడ్డుమీద అడ్డ వేసి దాగాళాసీ; రోడ్డుమీదనే వృత్తిజాతాలు; రోడ్డుకు అడ్డంగా అటు ఇటు పరుగెత్తే పిల్లలు....ఆ రెండుమూడు ఫర్లాంగుల దూరం వాహనచోదకులు ప్రాణాలు పిడికిట్లో పెట్టుకొని పోవలసి వస్తున్నది; నూతపోగువాని అటు ఇటు జరిగినా, ఎవరి ప్రాణానికి ముప్పో, ఏ గుడిసెమీదకు ఎక్కుతుందోననేభయం. ఇదివరకే భయం; లారీ రాకపోకలరద్దీ పెరిగినతర్వాత అది గుండెదడగా పరిణమించింది.

ఆ ఆక్రమణలు అట్లనేవుంటే, ఆ రోడ్డు ఆ విధంగానే అరాజకంగా వుంటే ఎప్పుడో ఏ క్షణంలోనో ఘోరమైన ప్రమాదం తప్పదు; అటువంటి విపత్తు జరగకముందే, ప్రాణనష్టం సంభవించకముందే ఆ ఆక్రమణలను తొలగించి, ఆ అరాజకాన్ని అరికట్టడం అవసరం, అదవి ఉక్కుహస్తంతో చేయగలిగితేగాని జరగదు.

ఆ పేదవాళ్ళు ఎక్కడకుపోవాలి అనే ప్రశ్న వస్తుంది. పేదవారికి ప్రత్యామ్నాయంగా స్థలం చూపించవలసివస్తే, వీరికి చూపించాలి. కాని పేదవారైనంతమాత్రాన రోడ్లను పీడించు ఆక్రమిస్తుంటే అదిమాత్రం ఎట్లా సమర్థనీయ మవుతుంది?

### జైలులో బాపూజీ జయంతి

జిల్లా జైలులో జరిగే గాంధీ జయంతికి ప్రత్యేక ప్రాధాన్యతవుంది. ఆ దినాన ఒక ప్రత్యేకతను, పవిత్రతను ఆపాదించి ఘనంగా జరుపుకుంటారు. అది జైదిల పండుగ మహోత్సవంకూడా.

ఈసారి జయంతి సభకు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు; కలెక్టర్ శ్రీ జన్నత్ హుసేన్ జ్యోతి వెలిగించి సభ ప్రారంభించారు. విడుదలతర్వాత ఖైదీలు, తిరిగి జైలులో అడుగుపెట్టకుండా, తమను తాము సంస్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

జిల్లాజడ్జి శ్రీ శివసాంబమూర్తి, శ్రీ లవణం, శ్రీమతి హేమలతా లవణం, బిషప్ శ్రీ పి. వి. బాలస్వామి, తదితరులు మాట్లాడారు.

జైలు కాంట్రాక్టరు శ్రీ పి. జనార్దనరెడ్డి ఖైదీలకు ఒక మైసూర్‌పెట్ ఫలహారమిచ్చారు. సభకు జైలర్ శ్రీ పి. గురవయ్య స్వాగతం, వందనసమర్పణ శ్రీ రామగోవిందయ్య వందనాలు చెప్పారు. తర్వాత ఖైదీలు 'కేపమెంపు' నాటిక ప్రదర్శించారు. ఆటల పోటీలలో గెలుపొందిన ఖైదీలకు శ్రీ శతి వి. పిందో కలం శ్రీమతి సంగాగాయి బహుమతులు అందించారు.

—శాకవ రిన 'శేకర్'

అందుకు జాయింటు కలెక్టరు దయాచారి తగినవాడు



# శ్రీనివాసులు అంతర్ధానం కేసునే అంతర్ధానం చేస్తూందా పోలీసు?

గూడూరు - తూపిలి శ్రీనివాసులు నాయుడు అంతర్ధానమై నేటికి నాలుగు నెలలా ఎనిమిది రోజులు. అయినా అతను ఏమైందీ ఈనాటివరకు తెలియలేదు. ఈ అంతర్ధానానికి సంబంధించి చెప్పదగిన కొత్త విషయమేమీ లేదు. అయినా అడ్వొకేటు శ్రీ పి. మాలకొండయ్య వెలిబుచ్చుతున్న అభిప్రాయాలు వివాదగ్రస్తమవుతూ పునః ప్రస్తావనకు పురికొల్పుతున్నాయి.

ఈ కేసుకు సంబంధించి చెప్పదగిన విశేషమేమీ లేదనడం కూడా పొరపాటే అవుతుంది. ఎందుకంటే తనభర్త జూన్ 3 తేదీ సాయంత్రంనుండి కనిపించడంలేదని అనుమానాలతో అతని భార్య ప్రమీలాంబ అనెం 20 తేదీ గూడూరు పోలీసుకు రిపోర్టుచేస్తే ఈనెం 9 తేదీ వరకు తననుకాని, తనబంధువులను గాని విచారించనేలేదని ఆమె చెప్పింది. ఒక వ్యక్తి కనబడకుండా పోయి, అతను ఏదైనా అఘాయిత్యానికి గురైవుంటాడేమోనని ఆందోళన చెందుతూ అతని భార్య రిపోర్టుచేస్తే అతని గూర్చి ఫిర్యాదు చేసినవారిని, వారి బంధువులను పోలీసు విచారించవలసిన అవసరంలేదా? ఇటువంటి సందర్భాలలో పోలీసు ఈ సాంప్రదాయాన్ని పాటించరా? గూడూరు పోలీసుకే ఈ పైతరి ప్రత్యేకమా? పోలీసుశాఖలోని పున్నతాధికారులు వివృత్తి చేయవలసిన ప్రశ్నలివి; ఫిర్యాదీనుండి సమాచారం సేకరించివుండవలసిందని భావిస్తే గూడూరు పోలీసు ఈవిషయంలో ఎందుకు వుదాసీనంగావుందో వారే విచారించాలి.

కేసుకు సంబంధించి పోలీసు ఏమి చర్యలు తీసుకుంటున్నదో, దర్యాప్తు ఏ కోణంనుండి జరుగుతున్నదో తెలియడంలేదు. కాని పోలీసు ఈ కేసును వదలివేయలేదని, దర్యాప్తు కొనసాగిస్తున్నదని తెలుస్తున్నది. ఈ సందర్భంలో శ్రీనివాసులునాయుడు ఆచూకీ తీయడానికి పోలీసు బృందం బెంగుళూరు, విశాఖపట్నంలకు పంపబడి వున్నాయని తెలిసింది. ఆ రెండు చోట్లమాత్రం వెతకడానికి పోలీసుకు ఎవరివల్లనైనా సమాచారం వుండి వుండాలి. అటువంటి సమాచారం ఎవరైనా వ్యక్తులు ఇచ్చివుంటే తెలిసి ఇచ్చారో, లేక మరేవుద్దేశ్యంతోనైనా ఇచ్చారో వూహించలేము.

పోలీసు దర్యాప్తు చేస్తున్నప్పుడు దానికి సంబంధించి వూహాగానాలు చేయడం వుచితంకాదు; ఒక్కోసారి నేర పరిశోధనకు ప్రతిబంధకం కావచ్చుకూడా! కాని నాలుగు నెలలు గడచిపోయింది! భార్య పిల్లలు, తల్లి దండ్రి గలిగిన ఒక వ్యక్తి ప్రాణానికి సంబంధించినవిషయం! పైగా దానికిసంబంధించినవారు పూటకో కంటా అనుమానాలు బలపడేవిధంగా అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. అటువంటప్పుడు వెలిబుచ్చిన అభిప్రాయం పైన వుత్పన్నమవుతున్న సందేహంపు వెల్లడించకుండా ఎట్లా వుండగలం?

అడ్వొకేటు శ్రీ మాలకొండయ్యతో ఇంటర్వ్యూ అంటూ ఒక స్థానికపత్రికలో ప్రశ్నోత్తరాల రూపంలో ఒక కథనం వెలువడింది. అందులోని "అసత్యము, అసంబద్ధమైన" అంశాలకు శ్రీనివాసులునాయుడు భార్య జవాబు వ్రాసుకొనివచ్చింది. ఆ ఇల్లాలు ఆవేదన ఈ ఒక్కమాటతో అర్థమవుతుంది- "....నాభర్తకు ఏమి హానిజరిగిందో, వారి ఆచూకీ ఎందుకు తెలియడంలేదో అనే ఆదుర్దాతప్ప ఒకవ్యక్తిని ఏదో నేరంలో ఇరికించాల్సిన అవసరం నాకు లేదు" అంటుంది ఆమె. తోటి ఇల్లాళ్ళ కళ్ళు చెమ్మగిల్లచేసేమాట! ఆమె చివర్న ఆవేదనతో ఇంకో మాటకూడా అంటుంది- "....ఇంటర్వ్యూలో కల్పించి చెప్పిన అబద్ధాలు చూస్తే ఏదో చేయకుండా వుంటే ఇంతగా ఎందుకు భయపడాలి? ఆంటిసిపేటరీ బెయిల్ ఎందుకు తీసుకోవాలి?" ఇంటర్వ్యూలో మాలకొండయ్య గారు వెలిబుచ్చిన ప్రతి అంశానికి ఆమె వివరణ ఇచ్చింది; స్థలాభావం-ఆ వివరాలను ప్రకటించలేము.

### మాలకొండయ్య 'ఇంటర్వ్యూ' రేకెత్తిస్తున్న అనుమానాలు అపోహలు

ఇంటర్వ్యూలో శ్రీ మాలకొండయ్య పదమూడ గూడూరు వాసులు ఏమగ నాగరాజు, 4వ వార్డు మునిసిపల్ కౌన్సిలరు పేటా రమణయ్యలకు శ్రీనివాసులు నాయుడ్ని వెతకడానికి కావలసి, 300 లు ఇచ్చానని; వారు తనవద్దకువచ్చి అతను బెంగుళూరులో వున్నట్టు చెప్పారని మాలకొండయ్య వుద్ఘాటించారు. ఆ నాగరాజు, రమణయ్య లిద్దరూ ఇది అబద్ధమని ఖండిస్తున్నారు; వ్రాతపూర్వకంగానే ఖండిస్తున్నారు. రమణయ్య తన జవాబులో ఇట్లా అంటాడు" అసలు మాలకొండయ్య నాకు తెలియదు, అసలు తెలుసుకోవలసిన అవసరం నాకు లేదు" అని స్పష్టంగా అంటున్నాడు. ఆగస్టు 17 తేదీ రాత్రి ఇద్దరు పిల్లలు తన వద్దకు వచ్చి మాలకొండయ్య పంపగా తాము వచ్చామని చెప్తూ నాగరాజు ఇల్లు అడిగారని, తాను చూపించానని అంటున్నాడు. ఆ ఇద్దరూ వచ్చినపుడు తాను వూళ్లో లేనని, తిరిగి వచ్చిన తర్వాత తనకోసం మాలకొండయ్య ఈ విధంగా మనుషులను పంపినట్లు చెప్పారని, మరురోజు నెల్లూరు జిల్లాకోర్టులో తనకోసం ఎందుకు పంపారని మాలకొండయ్యను అడిగానని, శ్రీనివాసులునాయుడు కొడుకుతో మట్లాడుతుండగా నేనే ఏమిటని మాలకొండయ్య ప్రశ్నించాడని;

-కొనసాగింపు 8 వ పేజీలో

# మరుగుదొడ్డిగా మారిన రేడియో రూం- కావలి మునిసిపాలిటీ దారుణ నిర్లక్ష్యం!

మునిసిపాలిటీ నిర్వాకం, నిర్లక్ష్య ధోరణిని ఇక ఎంతమాత్రం సహించబోమని కావలి పౌరులు హెచ్చరిస్తున్నారు. పదవీకాంక్ష పొందు సెంట్రలువారిలో చేరారు. ప్రజాసేవకంగాన్ని మాత్రం వదలలేకుండావున్న యువన్యాయవాది శ్రీ ఎం. వి. నారాయణ వివిధ పార్టీల నాయకులను, పౌర ముఖ్యులను సమీకరించి ఈ హెచ్చరిక చేశారు.

## జిల్లా వార్తలు

కావలి టౌనులో ఒకసారి కలియ తిరిగితే, అసలు మునిసిపాలిటీ అనే దొకటుందా అన్న సందేహం ఎవరికైనా కలుగుతుంది. నగరం పైగా వీధుల్లో దీపాలు వెలుగవు: రోడ్లంతా రొచ్చు. మురికతో రోతగావున్నాయి; వీళ్ళసమస్య ఎప్పటికో తీరదు.

ఇవికాక, 2 వార్డులో ఒక రేడియో రూం కడితే, అలనా పాలనా లేక అది మరుగుదొడ్డి క్రింద మారిపోయిందట! 11, 12 వార్డుల్లో కాలువలు లేక పోవగా నీరు రోడ్లోనే పారుతూ, పందులు, దోమలకు నిలయాలుగా వున్నాయట! శానిటరీ సిబ్బంది అసలు పని చేయడమే లేదట! నిధులన్నీ అధికారులు దుర్వినియోగం చేస్తున్నారని, ఈ ధోరణి మానుకొని పరిపాలనవ్యవస్థను పరిష్కరించడానికి పూనుకోకుంటే, ప్రత్యక్ష చర్యకు, పరిపాలందోళనకు పూనుకుంటామని 6 తేదీ సమావేశమైన అఖిలపక్ష పరిరక్షణ కమిటీ హెచ్చరించింది!

కావలి పౌరుల్లో ఈమాత్రం కదలిక రావడం మంచిదేకాని, ఇది ప్రకటనంకే పరిమితంకాక పటిష్టం సంఘం మొదలువంచే అందోళనగా పరిణమిస్తేనే ఫలితం; ఆదర్శప్రాయంగామవుతుంది.

### కావలిలో క్రిగ్ పోటీలు

నెల్లూరు జిల్లా క్రిగ్ మెమోరియల్ హైస్కూలు విద్యార్థుల టోర్నమెంటు డిసెంబరు 2 తేదీ నుండి కావలిలో జరుగుతాయి, వివరాలకు, దరఖాస్తులకు అన్ని స్కూళ్ళ హెడ్మాస్టర్లు కావలి జిల్లా హైస్కూలు ఫిజికల్ డైరెక్టర్‌కు అక్టోబరు 31 తేదీ లోగా వ్రాయాలట. జిల్లా క్రీడాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. ఎస్. శర్మ చెప్పారు.

### కావలికి కొత్త ఎం ఆర్ ఒ

కావలి మండల రెవిన్యూ అధికారిగా

-కొనసాగింపు 12 వ పేజీలో


నకిలీలను చూసి మోసపోకండి
"నిర్మల" పేరుచూసే తినండి
మా నిర్మల డీలక్స్
10 పైసల వక్కపొడిని మరొకసారి రుచిచూడండి
నిర్మల నట్ పౌడర్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ
ట్రంకురోడ్ — నెల్లూరు-524 001
Phones-Off.. 3795, Resi. 3796, Shop: 4796

ఆఫీసులు, సినిమాహాళ్ళు, హొటళ్ళు, లాడ్జీలు, మీ గృహాల
ఫ్లోరింగ్, వాల్ ప్యానలింగ్‌కు
గీతలు పడని, లారీ నడిచినా పగలని, యేమిదొర్లినా చెడిపోని
ఇటలీవారి సాంకేతిక పరిజ్ఞానంతో అమెరికావారి సహకారంతో తయారైన
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ముచ్చటైన
'స్పార్‌టెక్' సిరామిక్ టైల్స్
మన్నికకు, నాణ్యతకు, అలంకరణకు,
మీకునచ్చిన రంగులలో ఎన్నుకోండి.
4 అం x 8 అం
8 అం x 8 అం రెండు సైజులలో లభించును.
-: అన్ని వివరాలకు :-
శ్రీ కామాక్షి ఏజెన్సీస్
24/1369, శ్రీ కస్తూరిదేవి విద్యాలయం ఎదురుగా, దర్గామిట్ట నెల్లూరు.
ఫోన్స్: 4124, 3751, 3341.
చీలతో గీత గీచిచూడండి! గీతపడదు ఇది మా ఛాలెంజ్.

# ఎన్నికలు నిలిపివేయడానికి అడ్డదార్లు తొక్కుతున్నారు!

వి. ఆర్. కాలేజి కమిటీ ఎన్నికల వివాదాన్ని తెగిందాకా లాగ తలపెట్టినట్లుంది యాజమాన్యం. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు విద్యార్థులకు సెప్టెంబరు 30 లోగా ఎన్నికలు జరిపిస్తామని అమర్థ ఉదారంగా వాగ్దానం చేశారు. అన్నగారి మాటలకు అర్థాలే వేరన్న సామెతగా ఆయన చెప్పిన తేదీకి ఎన్నికలు కాదుగదా, కనీసం ఎన్నికల కార్యక్రమం కూడా ప్రారంభం కాలేదు. కొత్త ఓటర్ల నమోదుకు నవంబరు 30 తేది తుదిగడువుగా నిర్ణయించి, యాజమాన్యం 10 తేది పత్రికలకు ప్రకటనలు మాత్రం జారీచేసింది. తర్వాత మనసెందుకు మారిందో గాని వాటిని వెనక్కు తీసుకున్నారు. అడిగితే ఇంకొక వారం తర్వాత ఇస్తామన్నారు.

ఇంకొకప్రక్క కమిటీ నియామకానికి, నిర్వహణకు ఉద్దేశించిన కాలేజి కాన్‌స్టిట్యూషను సమూలంగా మార్చివేశారు. ఇప్పటివరకు కమిటీలో 14 మంది సభ్యులుండేవారు. వెంకటగిరి రాజాగారి నామినేషన్‌తో పలుగురు, పాత విద్యార్థుల సంఘం నుంచి ఎన్నికైనవారు పలుగురు, ఈ సమితి నుంచి ఎన్నికైనవారిలో ఐదుగురిని కోఆప్ట్ చేసుకోవాలని నిబంధనలో ఉండేది. వర్మాలగో సభ్యుడు ప్రిన్సిపల్.

ఇప్పుడు మార్చిన నిబంధనల ప్రకారం సభ్యులసంఖ్యను ఏడుకి కుదించారు. ఇందులో పాతకమిటీ ఇద్దర్ని నియమిస్తుందట. ఎన్నికద్వారా ఇద్దరు వస్తారు. మరొక ఇద్దరిని కోఆప్ట్ చేసుకుంటారు. అంటే దీనిప్రకారం, కాలేజి దాతలైన రాజాలకు పూర్తిగా ప్రాతినిధ్యం ప్రమేయం లేకుండా చేశారన్నమాట. ఇప్పటివరకు రాజాలు కాలేజికి పెద్దన్నలు; వారికి జమీందారీ రద్దువల్ల రాజ్యమే పోయింది కాబట్టి, ఇక ఆ పేరుతో వచ్చే పదవులా షండ కూడదన్నది వీరి అభిమతమట. కురాజాలకు రోషము, అభిమానము పోతున్నట్లులేదు; పైగా న్యాయపైన తమ హక్కును కోకిపెడుతుంటే నోరు మూసుకొని ఉంటారా?

## వి. ఆర్. కాలేజి కమిటీ పన్నాగాలు

ఈ చేర్పులు, మార్పులు ఏ అధికారంతో, ఏ సభ్యుల అంగీకారంతో చేశారో తెలియదు. కాలేజి నిబంధనావళి ప్రకారం కమిటీ కాలపరిమితి ఐదేళ్లు; ప్రస్తుత కమిటీకి అది పూర్తయి ఎనిమిదేళ్లు గడిచాయి. శ్రీ భక్తవత్సలురెడ్డి తాను అధ్యక్షుడినని చెప్పుకోవడమే తప్ప, 1976 లో శ్రీ ఆనం వెంకటరెడ్డి రాజీనామా తర్వాత అధ్యక్షుడుగా ఎవరూ ఎన్నికైనట్లు దాఖలాలు లేవు.

అంటే పదవిలో కొనసాగడానికే అర్హతలేని కమిటీ, కాలేజి నిబంధనావళిని మార్చివేసిందన్నమాట. కొత్త నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగదు మంచే, ప్రస్తుత కమిటీ చేతిలోనే తిరిగి కాలేజిని పెట్టడమవుతుంది. మొత్తం ఏడుగురు సభ్యులలో నామినేట్ అయ్యే ఇద్దరు, ప్రిన్సిపల్‌తో కలిసి, వారికి మూడు ఓట్ల బలం వస్తుంది. ఒకవేళ ఎన్నికల్లో ఇద్దరు ప్రత్యర్థులే ఎన్నికైనా, ఒక ఓటు మెజారిటీతో తమవారిని మరిఇద్దర్ని కోఆప్ట్ చేసుకుంటారు. వెరసి ఎన్నికలు జరిపీ వ్యర్థం.

ఈ సిరాకుల నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకెళ్ళితే, ఎన్నికలు ఓల్పిపోతాయి; ప్రభుత్వం ఈ మార్పులు చెల్లవని అంటే తామే కోర్టుకు పోతారు. అంటే బొమ్మ అయినా, బొరుసు అయినా ఈ కమిటీవారికే అనుకూలమన్నమాట.

మెజారిటీ బలుకులకోస్తుంటే, చూడు పట్టుకుని ప్రేలాడాలన్నసామెతగా వ్యవహరిస్తున్నారు, కమిటీ పెద్దలు, ఇన్నేళ్ల అడిగేవారు లేకుండా రాజ్యంచేసిన భక్తవత్సలురెడ్డి, మేనమామ ఆదిశేషారెడ్డిగారలు. అప్షరాల్ అకాలేజి పెత్తనం కోసం ఇంత కక్కుర్తి, అసంబద్ధంగా, అన్యాయంగా ప్రాకులాడుతున్నారంటే సిగ్గుచేటుగావుంది, వారి కుటుంబానికు కొత్తవారువస్తే తమ గోత్రాలు బయటపడతాయన్న భయం కారణమేమో!

ఏమైనా, కాలేజి ఎన్నికలను కమిటీ దయాదాక్షిణ్యాలకు వదలివేయడం పొరపాటు. తమ మాటప్రకారం 1976 నాటి నిబంధనావళి ప్రకారం, ఎన్నికలు జరిపించడం ప్రభుత్వ ధర్మం. అసలు ఎన్నికల నిర్వహణ కమిటీ నీకులనుంచి తప్పించి కలెక్టరువంటి అధికారులద్వారా జరిపిస్తేతప్ప న్యాయం జరగదు.

(మొదటిపేజీ కొరవ)

పరిధిని వారితో మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నారని తెలుస్తున్నది. అందువల్ల తెలుగుదేశం పార్లమెంటరీ సభ్యుల ప్రవర్తనగురించి చాటుమాటున కాకుండా బహిరంగంగానే పొగడుతున్నారు. ఈ పరిస్థితి ముఖ్యమంత్రికి బాగా ఇబ్బందికరంగా వుందని తె. దే. పార్లమెంటరీ సభ్యులను భారతదేశంపార్టీ ఏర్పాటు ఒక అదుపు ఆజ్ఞ దగ్గరని. అయిన భావిస్తున్నట్లు తెలిసింది. వారు అదుపు తప్పితే పార్లమెంటరీ పార్టీలో చేరిక కావచ్చునని పార్టీపైకూడా దాని ప్రభావం పడి తీవ్ర రాజకీయ పరిణామాలు వస్తాయని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు.


## మామిడి అంట్లు అమ్మబడును

రేతమామిడితోటలో కొమ్మకుకట్టిన అంట్లు, రసాలు, జలాలు, కలెక్టరు, బంగినపల్లి రకములు అతిసరసమైన ధరలకు లభించును, వివరములకు:

| కీర్తి యేజెన్సీస్ | శ్రీ వెంకటరమణ పెయింట్స్ స్టోర్స్ |
|---|---|
| గవర్నరుపేట | సంతపేట, నెల్లూరు |
| విజయవాడ | ఫోను : 4415 |
| ఫోను : 62733 | |

DRILLCO

DRILLING OUR WAY AHEAD...




AUTHORISED DEALER

SREE SASIREKHA MICA SUPPLIES

Gudur, NELLORE DIST. (A. P.) Pin : 524 101

Phone : 200

## మామిడి, టెంకాయ, యూకలిప్టస్

మొక్కలు వేసే రైతులకు సూచనలు

మొక్కలు నాటికి 90 శాతం బ్రతకాలంటే భూమిలోని

టెరమైట్స్ మరియు వైట్ యాంట్స్ మొదలగు

క్రిములను నివారించుటకు

## క్లోర్‌డెక్స్ 5% డస్ట్

ఈ క్రింది పద్ధతిలోవాడిన పూర్తి రక్షణ లభించును

క్లోర్‌డెక్స్ 5% DP

( 5% పొడిమందు– చెదపురుగులు: కట్ వర్మ్స్ మొ. వాటి కొరకు )

ఉపయోగించవలసిన పద్ధతులు, మోతాదులు

| | |
|---|---|
| యూకలిప్టస్ (నామాయిల్) ; (చెదపురుగులకు) | 10 గ్రా, పొడిని మొక్కకోసం తవ్విన గోతిగా వేసి బాగుగా కలపవలెను, మొక్క నాటినవిమ్మట పీకు పెట్టవలెను. |
| నిమ్మచెట్లకు (కట్‌వర్మ్‌కు) | ఎకరమునకు 20 Kg, పొడిని వాడవలయును అనగా సుమారు 200 చెట్లకు |
| వేరుశెనగ: | 15 Kg పొడిమందు / ఎకరమునకు |
| టెంకాయ: | 20 Kg పొడిమందు/ఎకరమునకు లేక 600 గ్రాములు/చెట్టునకు, |
| మామిడి: | 100 గ్రాముల పొడి ప్రతి చెట్టుకు. |

ఈ పొడి మందును ఏ ఇతర పొడి మందులతోనైనా కలిపి ఉపయోగించవచ్చును.

తయారుచేయువారు :

Registered Office :

SMP (P) LIMITED

94, Nagindas Master Road

FORT – BOMBAY–400 023

Regional Office :

16/609 Brindavanam – NELLORE-524 001

Phone : 4275 – 5813

స్వామియే శరణం అయ్యప్ప

నెల్లూరు పట్టణ ప్రజలకు సదవకాశం

## కార్తీక్ స్టోర్సు

## 'శ్రీటెక్స్' షోరూం

14/363, గద్దంవారివీధి, నెల్లూరు–1.

23–10–85 తేదీన ప్రారంభిస్తున్నందుకు సంతసిస్తున్నాము

కంపెనీ రేట్లతో బనీన్లు, డ్రాయర్లు, బ్రాసరీలు మరియు

ఆడ, మగవారి ఫ్యాన్సీ డ్రెస్సులు లభించును,

దర్శించి కొనండి ! ధరించి వాడండి !!

ధర తేడా తెలుసుకోండి ! విలువ తెలుసుకోండి !!

అందానికి మరోపేరు "శ్రీటెక్స్"

'శ్రీ టెక్స్'తోపాటు మరెన్నో అందమైన, విలువైన బనియన్లు డ్రాయర్లు కలవు.

బహుమతి : ఖరీదుచేసిన ప్రతి మూడువస్తువులకు ఒక అందమైన చేతి రుమాలును, ఖరీదుచేసిన ప్రతి ఆరు వస్తువులకు ఒక ప్రభుత్వ లాటరీ టికెట్‌ను ఉచితంగా పొందండి

ఒకసారి విచ్చేయండి! మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి.

బనియన్లు, డ్రాయర్లు, బ్రాసరీలు మా ప్రత్యేకత.




ఎం. ఎస్. రెడ్డిని సుదీర్ఘ సినీజీవితంలో తొలిసారిగా గెలుపుల పల్లకి ఎక్కించింది 'పల్నాటి సింహం': అది మోసిన బోయీలు కృష్ణ, దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి, జయసుధ, ఎ. ఎస్. ఆర్. స్వామి, శారద, రాధలకు ఆయన కృతజ్ఞతతో అక్షర సత్కార మందజేస్తున్న దృశ్యం.

# తెలుగు భాషావికాసానికి పదిలక్షల నిధి: ఎమ్మెస్‌రెడ్డి వితరణ

పలుకులోన కలదు పెన్నేటి గంగల
మనసులోన కలదు మల్లెమాల


—డా. ఉండేల మాలకొండారెడ్డి

కార్యదీక్షయందు క్రమవర్తనమందు
దక్షులగు వారి సహాయకవనమందు
వరద పొంగువంటి వాగ్వైభవమునందు
మధుర మేటి యగుకు మల్లెమాల

—మూదివర్తి కొండమాచార్యులు

కవులు భావనలో ఉజ్జ్వలంగా దీపిస్తున్న మల్లెమాల సుందరరామిరెడ్డిగారికి వైదిక శైల్పులతో షష్ట్యబ్దిపూర్తి మహోత్సవం గత 18 తేదీ మద్రాస్ ఆర్కెస్ట్రా హాలులో మహావైభవోపేతంగా జరిగింది. ఈ ఉత్సవానికి పలువురు చలనచిత్ర నిర్మాతలు, సినీ కళాకారులు, కవయిత్రులు వచ్చి శ్రీ యం. యస్. రెడ్డిని అభినందించారు. ఇదివరలో తన సినిమాలకు దర్శకత్వం వహించిన కమలాకర కామేశ్వరరావుగారిని, సంగీత దర్శకుడు సత్యంగారిని, సినీ కథయిత రాజశ్రీగారిని మరికొంతమంది కళాకారులను శ్రీ రెడ్డి ఘనంగా దుశ్శాలువలతో సత్కరించారు.

ఈ షష్టిపూర్తి సభకు ప్రముఖ చలనచిత్ర నిర్మాత విశ్వేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. కావలి శ్రీ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, తెలుగుగంగ స్పెషల్ కలెక్టరు శ్రీ కె. వెంకటశివయ్య, డాక్టర్ ఉండేల మాలకొండారెడ్డి దంపతులు, డాక్టర్ అన్నజోస్యుల వెంకటసుబ్బయ్య, శ్రీ మూదివర్తి కొండమాచార్యులు సదస్సులో పాల్గొన్నారు.



షష్టిపూర్తి కళ్యాణ జంట— ఎమ్మెస్‌రెడ్డి, సౌభాగ్యమ్మ

శ్రీ ఎం. ఎస్. రెడ్డి షష్టిపూర్తి ఉత్సవానికి స్ఫూర్తినిచ్చిన పుస్తకం "మొగలి రేకులు" అనే ఉండేల మాలకొండారెడ్డిగారి కావ్యం ఆయన అంకితం పుచ్చుకోవడం. ఉండేల గొప్పకవి. "మొగలి రేకులు"లోని ఎన్నోగీతాలు వసితలలో శాశ్వతముద్ర వేసుకుంటాయని శ్రీశ్రీ అభినందించిన ఉత్తమకావ్యం - కృతి స్వీకర్త శ్రీ సుందరరామిరెడ్డి కృతికర్త శ్రీ మాలకొండారెడ్డి పరస్పరం సంభావించుకున్నారు. ఈ సందర్భంలో శ్రీ మాలకొండారెడ్డి పతీమణి కూడా మాట్లాడారు.

తెలుగుభాషావికాసానికై తాను అచిరకాలంలోనే పదిలక్షల నిధిని సమర్పిస్తానని, తనకు అరవైయేళ్ళు నిండుతున్న ఈరోజు అందుకు తొలిటోకెగా అరవైవేలు ఇస్తున్నానని, ఎవ్వరినీ అర్థించకుండా తన అభిలాష తన్నుకు నెరవేర్చుకుంటానని ఆయన హార్దిక్యాలం సార్వ ప్రకటించారు. రెడ్డిగారి షష్ట్యబ్దిపూర్తి కార్యక్రమ సందర్భంలో ఆయన సోదరులు డాక్టర్ మల్లెమాల వేణుగోపాలరెడ్డి వ్యవహరించారు.

రెండుగంటలపాటు జరిగిన ఈ షష్టిపూర్తి సభ అపూర్వమనిపించింది. యం. యస్. రెడ్డి శక్తికిమించిన ఔదార్యం కల వ్యక్తి, తనజీవితం కళ్యాణమయం చేసుకోవాలన్న తపన. ఏదో ఒకమంచి పని చేసి మంచిపేరు సంపాదించుకోవాలనే ఆవేదన అగుపిస్తుంది. మెచ్చదగిన విషయమే మరి.

యం. యస్. రెడ్డి నిరాఘాటంగా, కమనీయంగా పద్యమూ, వచనమూ పలికించగల చెయిదిరిగినకవి.

కళమీది మక్కువతోనే ఆయన చలనచిత్ర నిర్మాతగామారి ఇరవై ఏళ్ళ నాడు మద్రాసులో అడుగుపెట్టాడు. తలకుమించిన భారాన్నే మోస్తూ ఆయన ప్రతుకులో బాగా అలసిపోయారు. ఏనాటికైనా ఆ రంగంలోనే విజయం సాధించి తీరకపోతానా అనేగట్టినమ్మకం, మొండి పట్టుదల, కవితావ్యసనంతప్ప అన్య వ్యసనాలకు తావీయని వ్యక్తిత్వం, సాహసోపేతమైన వితరణ స్వభావం ఆయన్ను పత్రికలలో ఇంతకాలం నిలిపాయి.

పల్నాటిసింహం అద్భుత విజయం సాధించడంతో ఆయన పొంగిపోయారు. అది తన షష్టిపూర్తి దినాన్నే తటస్థించడం విశేషం, అదృష్టం. అరవై ఏళ్ళ తర్వాత ఆయన దశ తిరిగిందా అన్పిస్తుంది.

జీవనప్రవంతి సుఖదుఃఖ మిశ్రితం. అదెంటికీ ఎన్నడూ నిలకడవుండదు. ఈ నిజంతెలిసినవ్యక్తి ఒడిదుడుకులు ఏర్పడినప్పుడు క్రుంగిపోకుండా ఉత్తమ జీవితలక్ష్యం సాధించేవరకూ విశ్రమించదు. ఇది స్థితప్రజ్ఞుని లక్షణం. ఈ లక్షణం బాగా ఒంటబట్టినవ్యక్తి శ్రీ సుందరరామరెడ్డి మంచి మనసున్న మనిషి చలనచిత్ర రంగంలో బాగా అనుభవం గడించారు. వారు మున్ముందు మన సంస్కృతికి అద్దంపట్టే సందేశాత్మకాలైన మంచిచిత్రాలు తీయాలని, ఆ మార్గంలో ప్రగతిసాధించాలని, అందుకు మరో ప్రతిభావంత షష్ట్యబ్ది చక్రభ్రమణాన్ని వారు సుందరంగా దర్శించాలని ఆశిద్దాం.

—మా. ప్ర వి.

**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరం చందా | 40-00 |
| ఆరునెలలకు .. | 20-00 |


దొమ్మిన సుబ్రహ్మణ్యం అండ్ సన్స్
సంతపేట : : నెల్లూరు.
ఫోన్లు : అంగడి 3335 ఇల్లు 3738
స్టాకిస్టు : వంశీ ఎంటర్ ప్రైజెస్, సూళ్ళూరుపేట.
మీ భవన నిర్మాణమునకు కావలసిన
ధర తక్కువ శిల్పా సెమ్ మన్నిక ఎక్కువ
40 కేజీల బస్తా 1-కి రూ 40-00 లు మాత్రమే
శిల్పాసెమ్ కట్టుబడికి, లాదునకి; పూతపనికి వైట్ వాషింగుకు ఉపయోగించవచ్చును. వాడే విధానము :
కట్టుబడికి : ఒక టకారా శిల్పాసెమ్; 8 టకారాలు ఇసుక కలుపవలెను,
లాదుపనికి : ఒక టకారా శిల్పాసెమ్. 8 టకారాలు ఇసుక కలుపవలెను,
పూతపనికి : ఒక టకారా శిల్పాసెమ్. 4 టకారాలు ఇసుక కలుపవలెను.
ఒక బస్తా శిల్పాసెమ్ 6 అంకణముల ఇంటికి లోపల బయట వైట్ వాషింగ్ వేయవచ్చును
గమనిక : ఒక బస్తా శిల్పాసెమ్‌తో 500 ఇటుకరాళ్ళు కట్టవచ్చును, గామగ వేయవలసినఅవసరంలేదు, నాళ్ళకు తొక్కనవసరంలేదు, గ్యారంటీ ఇవ్వబడును.
తాలూకాల వారీగా స్టాకిస్టుషిప్‌లు ఇవ్వబడును.





ఇదిగో! క్రొత్త
ప్రెస్టేజ్
ఫోన్: 4212
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి నెల్లూరు
NAGA



ఇన్‌కంటాక్సు డిపార్టుమెంట్, నెల్లూరు
వేలం ప్రకటన
శ్రీ యన్. పిద్దారెడ్డిగారి భార్య శ్రీమతి భూదేవమ్మగారి ఆదాయపన్ను బకాయిలకుగాను ఆదాయపన్ను రికవరీ ఇన్‌స్పెక్టరుగారిచే 30-10-85 తేదీన నెల్లూరు, తోటలోని డోర్ నెం. 16/1040 గల ఇల్లు బహిరంగముగా వేలము వేయబడును. వలయువారు టాక్సురికవరీ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వి. సాయిబాబాగారిని రంగనాయకులపేటలోని వారి కార్యాలయమునందు సంప్రదించగలరు.
4-10-85 తేదీ
-యన్. సూర్యనారాయణ
టాక్సు రికవరి ఆఫీసరు, ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు
నెల్లూరు

# జిల్లా వార్తలు (5వ పేజి కొరవ)

శ్రీ టి. బ్రహ్మయ్యను నియమించారు; ఇక్కడుండిన శ్రీ టి. పార్థసారథి సెలవుపై వెళ్ళారు.

## పెదబ్బీపురం కల్వర్టు కుంభకోణం?

ఆత్మకూరు తాలూకా పెదబ్బీపురం చెరువుకుంది, దిబ్బీపురం చెరువుకు నీరుపోయే కాల్వకు కట్టిన కల్వర్టు నాసిరకంగా ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. ఈ రెండింటిమధ్య అప్రోచ్ రోడ్డు, కల్వర్టులకు ఒక పెద్ద భూస్వామి కాంట్రాక్టు తీసుకున్నాడట. కల్వర్టుకు కావలసినరాయిని, చెరువుకట్టమీంచి తీసి దానికి తెర్వాతట్ల సిమెంట్ వాడకం చాలా స్వల్పమట. అసలు కట్టడపు ఎస్టిమేషన్ ప్రకారం జరగలేదట. చెరువు మంచి నీరు వానాకాలం ఉధృతంగావస్తే కల్వర్టు మొత్తం కొట్టుకొనిపోయేట్టుందని. ఇంత నాసిరకంగా పూర్తిచేయడంవల్లనే దానికి బిల్లు ఇవ్వడానికి ఒక ఇంజనీరు నిరాకరిస్తే, ఆతన్ని బదిలీ చేయించాడని ఫిర్యాదు.

ఎస్. ఇ. గారు ఒకసారి పరిశీలించడం బాగుంటుంది.

## కలిచేడు బస్సుప్రమాదంతో మృతి

వెంకటగిరి- పొదలకూరు బస్సు కలిచేడు దగ్గర 6 తేదీ ఉదయం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నది. ఉదయం 10 గంటల ప్రాంతంలో, రోడ్డో నిలబడివుండిన పీర్ సాబ్‌జాన్ అనే యువకుడి పైకి బస్సు ముందుచక్రాలు రెండూ ఎక్కాయట; అతడక్కడికక్కడే చనిపోయాడు.

## చిన్నచెరుకూరు చిత్రపటావిష్కరణ

ఇందుకూరుపేట తాలూకా చిన్నచెరుకూరు ఉ. స. హైస్కూలులో 2 తేదీ, గాంధీజయంతి సందర్భంగా, స్వర్గీయ రామరాఘవరెడ్డి చిత్రపటం ఆవిష్కరించారు, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, జి. స. అధ్యక్షుడు డాక్టర్ బాలచెన్నయ్య, సమితి అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలురెడ్డి ఈ సభలో ప్రసంగించారు. హెడ్మాస్టరు శ్రీ టి.వి. సుబ్రహ్మణ్యం స్వాగత వందనాలు చెప్పారు.

## వెంకటగిరి జాతరలో అపస్వరాలు

వెంకటగిరి జాతరలో ఈసారి పలు అపస్వరాలు పల్కాయి; అపచారం జరిగిందనే భీతిని భక్తులలో కల్గించాయి. పోలేరమ్మ విగ్రహాన్ని ఏఏటికాఏడు కొత్తమట్టితో చేస్తారు. అందువల్ల చాలా సున్నితంగా, జాగ్రత్తగా చూసుకుంటారు; కాని ఈ ఏడాది జాతరలో విగ్రహాన్ని ఊరేగించిన చప్పరంపైకి జనం తోసుకుని ఎక్కారట. ఆ తోపుడుతో విగ్రహం తల విరిగిపోయింది. వెంటనే పైపైన సర్దారుకాని, కొంతసేపటి తర్వాత మళ్ళీ తల పూర్తిగా వాలిపోయిందట.

ఈ జాతరలో ఇప్పటివరకు ఇటువంటి సంఘటన జరిగిన సాక్ష్యమే లేకపోవడంతో వెంకటగిరీయులు తమ గ్రామానికేదో అరిష్టం దాపురించిందని భీతిల్లుతున్నారు.

## ఇందుకూరుపేట పశుశిబిరం

నెల్లూరు రోటరీక్లబ్ ఇటీవల ఇందుకూరుపేటలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించింది. 160 పశువులకు చికిత్స, 20 పశువులకు శస్త్రచికిత్స చేశారు. సాయంత్రం దూడల ప్రదర్శన జరిగింది.

చిన్నసభ- శ్రీ కుగువాడ సత్యనారాయణ అధ్యక్షించారు. శ్రీ వై. బి. రెడ్డి, శ్రీ గునుపాటి సుబ్బరామరెడ్డి, పశువుల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కృష్ణమాల్లారాజు.

## ఆత్మకూర్లో వాన

ఆత్మకూరు తాలూకా అంతా 5, 6 తేదులలో వర్షంపడింది, దీనివల్ల కరువు తీరకపోయినా, మంచినీటికొరత తగ్గింది.

## అనంతసాగరం "ఆరోగ్యదేవోభవ"

ఆత్మకూరు తాలూకా అనంతసాగరం ఆరోగ్యకేంద్రం సిబ్బంది గాంధీజయంతిరోజు 'ఆరోగ్యదేవోభవ' అనే కార్యక్రమం జరిపారు. సవ్వాటపాడు స్కూలులో సభ - శ్రీ ఎం. సుబ్బారెడ్డి అధ్యక్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ సి. సుందరరామరెడ్డి, డాక్టర్. టి. కన్నయ్య శ్రీ ఇందూరు యానాదిరెడ్డి. హెడ్మాస్టరు శ్రీ పి. హెచ్. ప్రసాదరావు తదితరులు మాట్లాడారు. శ్రీ వై. సుబ్రహ్మణ్యం వందనాలు చెప్పారు.


## పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా నెల్లూరుటౌను దర్గామిట్ట, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని 6/31 లో గల ఆటో ఇండస్ట్రీస్‌కు ఫ్యాక్టరీ బిల్డింగు, స్థలము చెంది యున్నది, సదరు స్థలము, ఫ్యాక్టరీ బిల్డింగును మాత్రము పై ఆటో ఇండస్ట్రీస్‌వారు విక్రయించదలచినారు, అందుమేరకు సుందరం ఇండస్ట్రీస్, మద్రాసు వారు కొనుగోలు చేయదలచినారు. పై విక్రయమునకు ఎవరికైన ఆక్షేపణలున్నయెడల 19-10-85 తేది లోగా మాకు తెలియపరచవలసినది.

జనరల్ మేనేజర్
సుందరం ఇండస్ట్రీస్ లిమిటెడ్
180. మౌంట్‌రోడ్
మద్రాసు-600 006

Phones : 810781
89288

## ● శ్రద్ధాంజలి ●



మా మిత్రుడు
యం. కొండయ్యరాజు
చనిపోయి 17-9-85 కు
సంవత్సరం నిండింది
16-10-85 తేది
ప్రథమవర్ధంతి సందర్భంలో
వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి.
వారి కుటుంబానికి మా సానుభూతి

మిత్రులు : బి. మురళి, బి. వి. చలపతి, వి. రామచంద్రయ్య
వై. బాబురావు.


శ్రీరామ్ చిట్స్‌లో చేరండి! ఫోన్: 6210 సిరిసంపదలతో తులతూగండి!!

# శ్రీరామ్ చిట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ (ప్రై.) లిమిటెడ్.,

5/944, స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు - 524 002

## విజయదశమి శుభ సందర్భమున మేము ప్రారంభించు గ్రూపులు

| నెలసరి వాయిదా మొత్తం | కాలపరిమితి నెలలు | | చీటీ మొత్తము | చీటీ పాడుటకు గరిష్ట పరిమితి | చేరిన సభ్యులకు ఉచిత బహుమతి |
|---|---|---|---|---|---|
| రు. 125 | 40 | | 5000 | 45% | "ఆంధ్రజ్యోతి" దశరా ప్రత్యేక సంచిక |
| రు. 200 | 25 | | 5000 | 30% | 5 గ్రాముల శుభకరమైన రజిత పతకము |
| రు. 250 | 40 | | 10000 | 45% | 10 గ్రాముల శుభకరమైన రజిత పతకము |
| రు. 500 | 30 | | 15000 | 30% | హామ్లిన్స్ జూనియర్ ఎన్‌సైక్లోపీడియా |
| రు. 1000 | 25 | Doctor's Group | 25000 | 30% | 10 గ్రాముల శుభకరమైన రజిత పతకము |
| రు. 500 | 60 | | 30000 | 45% | ప్రెస్టిజ్ ప్రెజర్ పాన్ |
| రు. 2500 | 40 | | 100000 | 45% | 10 గ్రాముల రజిత పతకము |
| రు. 4000 | 50 | | 200000 | 50% | 4 గ్రాముల శుభకరమైన బంగారు పతకము |

ప్రవేశ రుసుము అదనము

పై అవకాశము విజయదశమి లోపల సభ్యులుగా చేరిన వారికి మాత్రమే పరిమితము


Edited, Printed & Published by M. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)